జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 22 మే 2026 పేజీలు : 14






2 లో..

## నలుగురు దొంగల అరెస్టు... సొత్తు స్వాధీనం



# భారత సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**– ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**మిర్యాలగూడ, మే 21,( ప్రజాజ్యోతి ):**

భారతావనిలో ఆధునిక సాంకేతిక విప్లవానికి శ్రీకరం చుట్టిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ది అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు....మిగతా 2లో



# సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం

**మోత్కూరు, మే 21 (ప్రజా జ్యోతి):**

జన గణనలో కుల గణన చేపట్టాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి హర్షం వ్యక్తం చేసింది. గురువారం మోత్కూరు లో స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ నాయకులతో ఆ సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.

## హైదరాబాదీ ముత్యాలు... పోచంపల్లి ఇక్కత్ కలయిక..

# కేన్స్‌లో "భారతీయ సంస్కృతి వెలుగు"

## పోచంపల్లి ఇక్కత్ తో కేన్స్‌లో మెరిసిన రష్మీ ఠాకూర్



**భూదాన్ పోచంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):**

79వ ఫెస్టివల్ డి కేన్స్‌లో భారతీయ చేనేతకు అంతర్జాతీయ వేదికపై గుర్తింపు తీసుకువస్తూ రష్మీ ఠాకూర్ చారిత్రాత్మక అరంగేట్రం చేశారు. తెలంగాణ నేతన్నలు చేతితో నేసిన 200 ఏళ్ల పోచంపల్లి ఇక్కత్ కూచర్ దుస్తులతో ఆమె రెడ్ కార్పెట్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. "పోచంపల్లి టు కేన్స్" అనే థీమ్‌తో భారత జీఐ ట్యాగ్ చేనేతను ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ దుస్తులకు నిజాం కాలం నాటి వారసత్వాన్ని ప్రతిబింబించే హైదరాబాదీ ముత్యాలను జత చేయడం విశేషం. ఇకత్ డిజైన్‌కు అనుగుణంగా ముత్యాలను అలంకరించడం...మిగతా 2లో



# ఉపాధి హామీ.. పేదలకు ఉపాది

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..



**నూతనకల్ ..మే 21 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని శంభుని చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా వారు పనుల ...మిగతా 2లో

# ఓటర్ల జాబితా మార్పులపై రాజకీయ పార్టీలకు అవగాహన

**భూదాన్ పోచంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):**

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన విధివిధానాలను వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని అధికారులు కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నలుగురు దొంగల అరెస్టు... సొత్తు స్వాదీనం



**మిర్యాలగూడ, మే 21,(ప్రజాజ్యోతి):** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా ఆటకట్టించి, నలుగురు దొంగలను కటకటాలావెనక్కి నెట్టి సొత్తు స్వాదీనం చేసుకున్నారు మిర్యాలగూడ రూరల్ పోలీసులు. గురువారం స్థానిక సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం లో కేసు వివరాలు వెల్లడించారు డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపలసింగారం కు చెందిన సూరోజు భార్గవచారి, దండుగుల వినోద్ కుమార్, శివ నాగ మల్లిఖార్జున రావు, అదే మండలం మిట్టగూడెం కు చెందిన పఠాన్ అష్రఫ్ లు మిత్రులు. చెడు వ్యసనాలకు అలవాటై ఈజీ మని కోసం దొంగలుగా మారారు. నిందితుల్లో ఒకరైన వినోద్ కుమార్ కు మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం లో బంధువులు ఉన్నారు. వారింట్లో దిన కార్యక్రమాలకి మార్చి 21న మిత్రులతో కలిసి వచ్చారు.అదే గ్రామం లో ఒంటరిగా ఉంటూ కిరాణా షాపు నిర్వహిస్తున్న వృద్దురాలు బైసిని లక్ష్మమ్మ మెడలో బంగారు పుస్తెలతాడు ఉండడం గమనించారు. అదేరోజు తిరుగు ప్రయాణం లో మార్గమద్యలో చింతపల్లి గ్రామ శివారులో గుంపుల సైదులు అనే వ్యక్తి తన బైకు రోడ్డు పై నిలిపి కల్లు గీసేందుకు వెళ్లగా, ఒంటరిగా బైకు కనిపించడం తో సదరు నిందితులు బైకును దొంగలించుకు పోయారు. తిరిగి వృద్దురాలి మెడలో బంగారం కొట్టేసేందుకు ఏప్రిల్ 24న బైకులపై జప్తివీరప్పగూడెం చేరుకున్న నలుగురు దొంగలు ప్లాన్ ప్రకారం వినోదకుమార్, శివనాగ మల్లిఖార్జున రావులను ఊరి చివర కాపలాపెట్టగా, భార్గవ చారి, అశ్రాఫ్ లు లక్ష్మమ్మ కిరాణా షాపులో మద్యం సేవించి 500రూపాయల నోట్ ఇవ్వగా, చిల్లర తెచ్చేందుకు ఇంట్లోకి వెళ్లిన వృద్దురాలి వెనకే ఇంట్లోకి వెళ్లిన దొంగలు ఆమెను బెదిరించి, గాయపర్చి మెడలో బంగారు పుస్తెలతాడు గుంజుకుని, ఊరి చివర బైకులపై సిద్దంగా వున్న నిందితులతో కలిసి పారిపోయారు. రెండు చోరీలపై కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో దొంగిలించిన బంగారాన్ని అమ్ముకుని, సొమ్ము ను పంచుకుందామని ఈనెల 21న, మిర్యాలగూడ కు నిందితులు వస్తున్నారని విశ్వసనీయ సమాచారం తో ఆలగడప టోల్ గేట్ వద్ద కాపుగాసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద బంగారు పుస్తెలతాడు, 3 బైకులు, 5 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. కేసును చేధించిన రూరల్ సిఐ పి. నాగదుర్గా ప్రసాద్, ఎం. లక్ష్మయ్య, సిబ్బంది ని డిఎస్పీ రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# భారత సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు రాజీవ్ గాంధీ

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
## ఎమ్మెల్సీ శంకర్ నాయక్

(మొదటి పేజీ తరువాయి)




రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా గురువారం



పట్టణంలోని క్యాంపు కార్యాలయం, పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాగర్ రోడ్డులోని రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారన్నారు. నేడు మనం చూస్తున్న కంప్యూటర్ టెలికాం విప్లవాలు ఆయన దూరదృష్టి ఫలితమేనన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయసును 21 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు రాజకీయ భాగస్వామ్యం కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. 73 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్, నగరపాలక సంస్థలకు విస్తృత అధికారాలు కల్పించి గ్రామ స్వరాజ్యానికి ఆయన నిజమైన రూపం ఇచ్చారన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ సమగ్రత,శాంతి కోసం రాజీవ్ చేసిన త్యాగం అమూల్యమైనదని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా గంధ మల్ల అశోక్

**ఆలేరు మే 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన గంధ మల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు



# హైదరాబాదీ ముత్యాలు... పోచంపల్లి ఇక్కత్ కలయిక.. కేన్స్‌లో "భారతీయ సంస్కృతి వెలుగు" పోచంపల్లి ఇక్కత్ తో కేన్స్‌లో మెరిసిన రష్మీ ఠాకూర్

(మొదటి పేజీ తరువాయి)



ద్వారా భారతీయ వస్త్ర మరియు ఆభరణాల కళను ప్రపంచ వేదికపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ.. "ఇది నా వ్యక్తిగత అరంగేట్రం మాత్రమే కాదు.. తెలంగాణ నేతన్నల ప్రతిభకు దక్కిన గౌరవం. పోచంపల్లి చేనేతను హైదరాబాదీ ముత్యాలతో జత చేయడం భారత హస్తకళకు నా నివాళి" అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్, పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మే 13 నుంచి 24 వరకు జరుగుతున్న 79వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రష్మీ ఠాకూర్ హాజరు భారతీయ చేనేత మరియు హైదరాబాదీ ముత్యాలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. గ్లోబల్ ప్రపంచ వేదికైన క్యాన్ ఫిలిం ఫెస్టివల్ లో ఇక్కత్ చేనేత వస్త్రాలను ప్రదర్శించడంతోపాటు వాటికి ప్రపంచస్థాయి ప్రచారం కల్పిస్తున్న రష్మీ ఠాకూర్ కి చేనేత కళాకారుల అందరి తరపున పోచంపల్లి జాతీయ చేనేత అవార్డు గ్రహీత తడక రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ.. పేదలకు ఉపాది

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

(మొదటి పేజీ తరువాయి)

నాణ్యత,ఉపాధి కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు నమోదు శాతం వంటి అంశాలను పరిశీలించి వాటిపై అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామీణ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రతి పనిని పారదర్శకంగా సమయపాలన తో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు త్రాగునీరు,నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించడంతోపాటు అక్కడి వసతులను పరిశీలించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ పని కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలతో కాసేపు ముచ్చటించి పని వివరాలను అక్కడ జరుగుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ కూలీలతో ఎంతో చనువుగా మాట్లాడడంతో ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కూలీలు తెల్లవారుజామున లేచి పనికి సరైన టైంలో హాజరై ఎండ తీవ్రత కాకముందే ఇళ్లకు చేరుకోవాలని నిర్దేశించిన పనిని పూర్తి చేసి త్వరితగతిన ఇంటికి చేరుకోవాలని సూచించడంతోపాటు మీరు చేసిన పనికి తగిన వేతనం తప్పకుండా మీ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ పనులు లేని ఈ వేసవిలో చాలా చక్కగా పనికి వచ్చి తగిన వేతనం పొందుతూ చాలా సంతోషంగా ఉన్నారని రోజుకు ప్రతి గ్రామంలో 200 నుంచి 300 మంది కూలీలు పనిచేస్తూ జిల్లా మొత్తంగా 70 వేల మంది ఉపాధి హామీ పథకం పని ద్వారా లబ్ధి పొందుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు జిల్లా అధికారుల నుండి మండల అధికారుల వారీగా, గ్రామాల వారిగా ఆయా శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఎక్కువమంది ఉపాధి కూలీలు పనిలో పాల్గొనే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అధికారులు,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు మే 21 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో 7 వార్డు మార్కండేయ కాలనీలో 9వ వార్డు బీరప్ప స్వామి ఆలయం వద్ద, పట్టణంలో వైకుంఠధామం వద్ద సీసీ రోడ్డు పనులకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు త్వర త్వరగా చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పనులలో నాణ్యత చూపించాలన్నారు . ఆలేరు అంటేనే అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా చూడడానికి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, పస్తం ఆంజనేయులు, సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, నీరజ సిద్ధులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 1న సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సురవి యాదయ్య గౌడ్

**కోదాడ టౌన్ ,మే 21 (ప్రజా జ్యోతి):**

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న చేపట్టబోయే ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. గురువారం కోదాడ పట్టణంలో క్యాంప్ ఆఫీస్ ముట్టడికి సంబంధించిన వాల్ పోస్టర్లను జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సురివి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో సర్పంచులు అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో ఎన్నో ప్రగతి పనులు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్ఎఫ్‌సీ,ఎస్‌డీఎఫ్, సీడీఎఫ్ మరియు మన ఊరు మన బడి నిధులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగా మరికొందరు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించకపోతే జూన్ 1న హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కేశబోయిన మల్లయ్య యాదవ్, కోదాడ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు దొంగల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పక్కనే ఏర్పాటు చేసిన బార్ ను ఎత్తివేయాలంటూ ఆర్డివోకు వినతి

**మిర్యాలగూడ, మే 21,( ప్రజాజ్యోతి ):**

20 సంవత్సరాలుగా నడుస్తున్న ప్రవేట్ పాఠశాల పక్కనే ఇటీవల ఏర్పాటుచేసిన బార్ అండ్ రెస్టారెంట్ ను తొలగించాలంటూ గురువారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మెయిన్ రోడ్డు పక్కనే స్కై బార్ ను ఇటీవల ఏర్పాటు చేశారని, పది అడుగుల దూరంలోనే సుమారు 800 మంది విద్యార్థులు చదువుకునే లిటిల్ ఫ్లవర్ పాఠశాల గత 20 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. బార్ లో మందుబాబులు మద్యం మత్తులో అసభ్య పదజాలంతో దూషించుకోవడం, సీసాలు గ్లాసుల సౌండ్ పాఠశాలలోకి వినిపిస్తుందని, విద్యా బోధనకు ఇవి చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలకు, దేవాలయాలకు సమీపంలో వైన్సులు, బార్లు ఏర్పాటు చేయకూడదంటూ నిబంధన ఉన్నప్పటికీ, అందుకు విరుద్ధంగా పాఠశాల పక్కనే బార్ ఏర్పాటు చేయటం నిబంధనలు ఉల్లంఘించటమేనన్నారు. మరికొద్ది రోజుల్లో పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బార్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ ఉన్నారు.



# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

**కోదాడ టౌన్, మే 21 ( ప్రజా జ్యోతి):**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు.గురువారం వారి నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి,



కౌన్సిలర్లు తోట శ్రీను,కోటిరెడ్డి, కందుల కోటేశ్వరరావు, హరి ప్రసాద్,పాశం శ్రీను, గుండాపూనేని నాగేశ్వరరావు,గంధం పాండు, వంగూరి గోపి, షాబుద్దీన్, సుశీల రాజు, ఉప్పుగండ్ల శ్రీను,ముస్తఫా, జనార్ధన్, అలీ భాయ్, కాంపాటి శ్రీను, బాజాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

## పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రగతికి, యువతకు ఓటు హక్కు కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కొల్లా కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, తూణం కృష్ణ, పాశం శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, కట్టెబోయిన శ్రీను, షాబుద్దీన్,సుందరి వెంకటేశ్వర్లు, వంగూరి గోపి,ధన మూర్తి,సైదిబాబు, గంధం పాండు, ఉప్ప గండ్ల శ్రీను, సుశీల రాజు, రామిశెట్టి హరి ప్రసాద్, పిడతల శ్రీను, గుండపంగు రమేష్, లచ్చిమల్ల రామ్మోహన్, రహీం, శోభన్, రహీం, బాజాన్,నజీర్, అలీ భాయ్, ముస్తఫా, ఖాజా గౌడ్, పత్తిపాక జనార్దన్, బండారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# వేలం పాటకు గైరాజరైన దేవాదాయ శాఖ అధికారులు

నాంపల్లి,మే,21(ప్రజా జ్యోతి): మండలంలోని రెవెన్యూ గ్రామం మరియు గ్రామపంచాయతీ నాంపల్లి లో గల శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయ భూములు సర్వే నెంబర్లు 533, 534, 9,200, లలో ఎ. 9.13 గుంటల భూమి శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయం కోరిక దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పట్టాభూమి ఉంది.అత్యంత పురాతనమైన దేవాలయం. అట్టి దేవాలయ భూమి అన్యాక్రాంతం అవుతుండడంతో అట్టి భూమిని పూర్తిగా సర్వే చేయించి సరిహద్దులు నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా దేవాలయ భూమిలో దాతల సహకారంతో బోరు బావి తొవ్వించడం జరిగింది. బోరుబావిలో సమృద్ధిగా నీరు వచ్చింది. సర్వే నెంబర్ 9 లో ఒక ఎకరం తరి భూమి ఉంది.అట్టి దేవాలయ భూమిని బహిరంగ కౌలు వేలం పాట వేయాలని అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి నల్లగొండ కి విజ్ఞాపన చేయడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యనిర్వాహణాధికారి ఈఓ జయరామయ్య మే 20న బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారులో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని నాంపల్లి తహశీల్దార్, ఎస్ ఐ పోలీస్ స్టేషన్ నాంపల్లి, గ్రామ పంచాయతీ నాంపల్లి వారికి సమాచారం ఇవ్వడంతో పాటు, మీడియా ద్వారా ప్రకటన జారీ చేశారు. అదేవిధంగా గ్రామంలో దేవాలయ భూమి బహిరంగ కౌలు వేలం పాటలో నిర్ణీత సమయానికి పాల్గొనాలని, కౌలు వేలం పాటలో పాల్గొనడానికి పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని గ్రామంలో డప్పు చాటింపు చేయించారు. దేవాలయ శాఖ నిర్ణయించిన బహిరంగ కౌలు వేలం పాటలో పాల్గొనడానికి రైతులు సుమారు 30 మంది హాజరయ్యారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి జయరామయ్య ఆ శాఖకు సంబంధించిన ఏ ఒక్క అధికారి దేవాలయ ప్రాంగణానికి హాజరు కాలేదు. అసలే మండుతున్న ఎండలు రైతులు వేలం పాటలో పాల్గొనడానికి వచ్చి గంటల తరబడి నిరీక్షించినప్పటికీ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దేవాలయ ప్రాంగణానికి చేరుకోలేదు. అంతేకాకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు రైతులు బహిరంగ కౌలు వేలం పాట జరుగుతుందా లేదా అని సమాచారంతెలుసుకోవడానికి శరవాణి ద్వారా ఫోన్ చేసినప్పటికీ కనీసం స్పందించలేదు.కావున తమరు విచారించి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసానికి పాల్పడి వారి సమయాన్ని వృధా చేసిన ఎండోమెంట్ అధికారులపై శాఖా పరమైన చర్యలు




తీసుకోవాలని నా పెల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయం వ్యవసాయ భూమిని బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించడానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని సవినయంగా తమరికి విజ్ఞప్తి చేయుచున్నాను.

వినతి ఇచ్చిన వారిలో గురుపాదం గాలెంక

సీనియర్ జర్నలిస్ట్ల అధ్యక్షులు, నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు,బెల్లి సత్తయ్య యాదవ్ ,సింగిల్ విండో డైరెక్టర్ నాంపల్లి,కామిశెట్టి యాదయ్య కప్పెర లక్ష్మయ్య,నాంపల్లి సత్యం, దొటి పరమేష్ గడ్డి కొండయ్య, గుణబోయిన యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి.. డి ఎస్పీ రవీందర్ యాదవ్

భువనగిరి,మే 21(ప్రజాజ్యోతి)భువనగిరి,రూరల్ పోలీస్ స్టేషన్ ను డి ఎస్పీ బి.రవీందర్,యాదవ్ సందర్శించి పోలీస్ స్టేషన్ నిర్వహణ,రికార్డుల నిర్వహణ విధానం మరియు ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన,మాట్లా డుతూపోలీస్ స్టేషన్కు వచ్చే పిటిషనర్లతో రిసెప్షన్ అధికారి మరియు సిబ్బంది స్నేహపూర్వకంగా,మర్యాద పూర్వకంగా,మాట్లాడినప్పుడే ఫిర్యాదుదారులు సంతృప్తి చెందడంతో పాటు పోలీస్ శాఖపై గౌరవ భావం పెరుగు తుందని సూచించారు. ప్రజలకు త్వరితగతిన పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్లోని అన్ని రికార్డులు మరియు ఫైల్స్ను "5యా విధానం" ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలని,స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా,మరియు శుభ్రమైన వాతావరణంలో ఉంచాలని సూచించారు. రికార్డులు,ఫైల్స్ నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్శనలో భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ ఎం.అనిల్ కుమార్,కె.శివ శంకర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఆలేరు మే 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట ఎండలు అధికంగా ఉండడంతో గ్రామంలో నీటి సమస్య ఉండకూడదని నీటి శుద్ధికరణ కేంద్రం



ప్రారంభించమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సాగర్ రెడ్డి



**ఆలేరు మే 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కట్టె గుమ్మల సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు ఎజాస్, కౌన్సిలర్ ఆంజనేయులు, సంపత్, కోఆప్షన్ సభ్యులు చింతకింది మురళి, ఎమ్మెస్ విజయకుమార్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

**ఆలేరు మే 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారూ. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొమురయ్య, గ్రామ సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్,మహిళా



మండల అధ్యక్షురాలు ఝాన్సీ, పార్టీ సీనియర్ నాయకురాలు కవిత, కార్తీక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు



# పది లో ఫెయిల్ అయిన విద్యార్థులు రెమెడియల్ సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి...!

**- జిల్లా విద్యాధికారి బిక్షపతి**





**మిర్యాలగూడ, మే 21,( ప్రజాజ్యోతి ):**

పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల రెమెడియల్ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకో వాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు.గురువారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు నిర్వహించబడుతున్న రెమెడియల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫెయిల్ అయిన సబ్జెక్టులలో సందేహాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకోవాల న్నారు.అడ్వాన్స్ సప్లమెంటరీ నందు ఉత్తీర్ణులై ఉన్నత చదువులుచదువుకోవచ్చని తెలిపారు. ఓటమి విజయానికి నాంది అవుతుందని మనసుపెట్టి చదివితే గొప్ప ప్రయోజకులు అవుతారని ఉదాహరిం చారు. వేసవి శిక్షణలో పాల్గొనే విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )ప్రతిరోజు పెరుగన్నం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఆర్థిక గణాంక అధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్,పద్మజ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**మోత్కూరు , మే 21 (ప్రజా జ్యోతి):**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండుగోని రామచంద్ర గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఘన గాని నరసింహ, కోమటి మచ్చ గిరి, పి .శేఖరా చారి, బద్దం నాగార్జున రెడ్డి, పల్లపు సమన పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**అక్రమ రవాణా అరికట్టడం వలన ఈ ఏడాది ప్రభుత్వానికి 83 కోట్ల ఆదాయం**

**నకిలీ బిల్లులతో, రాత్రి వేళల్లో అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**ఇసుక అక్రమ రవాణాదారులకు కౌన్సెలింగ్**





**మిర్యాలగూడ, మే 21, ( ప్రజాజ్యోతి ):**



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారి కి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి, అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.35 కోట్ల ఆదాయం వచ్చిందని, 2025 సంవత్సరంలో అది రూ.43 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇసుక ద్వారానే ప్రభుత్వానికి రూ.83 కోట్ల ఆదాయం సమకూరినట్లుతెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో ఈ ఏడాది ఇప్పటివరకు దాదాపు196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్టవ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలు నేరమన్నారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘాకొనసాగుతోందన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలుపాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం తెలపాలన్నారు. అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఎలాంటి పైరవీలు, సిఫార్సులు నడవవని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ పి. నాగ దుర్గా ప్రసాద్, ఎస్ఐలు లక్ష్మయ్య, కృష్ణయ్య ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# వంశీకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):**

మహా న్యూస్ అధినేత వంశీకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ స్వేరో నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీకి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి బాగోతాన్ని బయటపెట్టారన్నారు. ?అయితే, సమాజానికి వాస్తవాలు వివరించిన ఆర్‌ఎస్పీని అభినందించాల్సింది పోయి, మహా న్యూస్ ఛానల్‌లో ఆయనపై అసభ్యకరమైన పోల్ నిర్వహించడం దుర్మార్గమన్నారు. ఆర్‌ఎస్పీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వంశీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పిడమర్తి దశరథ, పాల్వాయి లక్ష్మణ్, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, కొండ కిరణ్, లలిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# యర్రకుంట తండా రహదారిపై కంపచెట్ల తొలగింపు

**చింతలపాలెం, మే 21 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం మండల కేంద్రం నుంచి యర్రకుంట తండా గ్రామానికి వెళ్లే రహదారి ఇరువైపులా పెరిగిన కంపచెట్లను గురువారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమాన్ని చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రహదారిపై పెరిగిన కంపచెట్ల వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వాటిని తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రకుంట సర్పంచ్ భూక్య రవి, సీపీఎం మండల కార్యదర్శి పుల్లయ్య, వార్డు సభ్యులు రామిరెడ్డి, షేక్ మస్తాన్, షేక్ మౌలా, షేక్ రియాజ్, షేక్ మైబెల్లి, మాజీ ఎంపీటీసీలు తోడేటి మహత్యం, అమరబోయిన శీను, పరిమి నరసింహారావు,




జనగ బ్రహ్మం, రెక్కల గోపిరెడ్డి, తన్నీరు శీను తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**హాలియా,మే21(ప్రజా జ్యోతి)**

భారతదేశంలో ఆధునిక సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దే అన్నారు.గురువారం హాలియా పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజా రమేష్ యాదవ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ యువతకు 18 సంవత్సరాల కే ఓటు హక్కును ఐటీ రంగాన్ని పరిచయం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెడ్ల నరసింహ,కాసర్ల గిరి,శ్రీ హరి,శివ,అజయ్,బ్రహ్మి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పీడీ కి పిర్యాదు.

**చింతపల్లి మే 21(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలో ఉన్న వెలుగు కార్యాలయంలో పనిచేసే సీసీ నాగమణిపై వివోఏ ల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డికి పిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలం పీ.కే మల్లెపల్లి గ్రామానికి చెందిన గనిపల్లి మాధవి 2018 నుండి అదే గ్రామంలో విఓఏ గా పని చేస్తోంది.అయితే గత ఎనిమిది నెలల క్రితం చింతపల్లి వెలుగు కార్యాలయనికి సీసీ అధికారిగా ఇంచార్జిగా వచ్చినట్లు తెలిసింది.ఇక సీసీ నాగమణి వచ్చిన రెండు నెలలు సైలెంట్ గా ఉన్న కొన్ని నెలల నుండి ఆమె నిజ స్వరూపం బయటపడినట్లు విఓఏ లు ఆరోపించారు. కుర్మపల్లి క్లస్టర్ సంబంధించిన ఎనిమిది విఓఏ లకు సీసీ నాగమణి ఆధ్వర్యంలో పని చేయాలి.అందులో పీ.కె మల్లెపల్లి గ్రామానికి చెందిన విఓఏ మాధవిని సీసీ నాగమణి గత నెల క్రితం నుండి మనిషికి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు.తన గ్రామ సంగం నుండి ఒక లక్ష 50 వేల రూపాయలు విఓఏ మాధవి అప్పుగా తీసుకొని తనకు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు బాధితురాలు మాధవి చెప్పుకొచ్చారు.దీంతోపాటు లోన్లు తీసుకునే ప్రతి సంగం నుండి కొంత అమౌంట్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పిర్యాదులో పొందుపరిచారు.నేను ఎలాంటి తప్పు చేయకున్న నన్ను గ్రామంలో ప్రజల ముందు దోషిగా నిలబెట్టారని బాధితురాలు పీ.డీ శేఖర్ రెడ్డి ముందు కన్నీరు పెట్టుకున్నట్లు కొందరు విఓఏ లు తెలిపారు.గ్రామంలో కొందరు కావాలని సీసీ నాగమణితో కుమ్మక్కై తనను తొలగించడానికి కుట్ర పన్నినట్లు విఓఏ మాధవి అన్నారు.పూర్తి విచారణ చేపట్టి సీసీ నాగమణి మీద చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని పీ.డీ శేఖర్ రెడ్డికి వివోఏ లతో కలిసి పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో విఓఏ మండల అధ్యక్షుడు జంగయ్య,కార్యదర్శి మేఘమాల,ఇందిరమ్మ, నిర్మల,మౌనిక,జ్యోతి, కవిత,పావని, తదితరులు పాల్గొన్నారు.

పూర్తి సమాచారంతో రేపటి మరో కథనంలో



# నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాల తనిఖీ..





**తుంగతుర్తి, మే 21,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో నార్కోటిక్, డాగ్ స్క్వాడ్ బృందాలు గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలన, గుర్తింపు లక్ష్యంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...సమాజంలో గాంజా ఇలాంటి మాదకద్రవ్యాన్ని నిర్మూలించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందనీ దీనిలో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో టీ స్టాల్స్, పాన్ షాప్స్, రోడ్డు వెంట ఉన్న హోటల్స్, బస్టాండ్, కూరగాయల దుకాణాలు నందు నార్కోటిక్ డాగ్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో తుంగతుర్తి పోలీసులు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైనర్స్ / ఫ్యాకల్టీ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశముఖీ గ్రామంలో నిజాం కళాశాల ఎదురుగా ఉన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో ఏఎఫ్సిఏటి, ఎన్డిఏ, (యూపీఎస్సీ) కోర్సుల బోధనకు అనుభవజ్ఞులైన ట్రైనర్స్ / ఫ్యాకల్టీ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మ్యాథమేటిక్స్, రీజనింగ్, ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్‌తో పాటు జనరల్ స్టడీస్ విభాగాల్లో (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్) బోధన అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ముఖ్యంగా ఇంగ్లీష్ బోధనలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల ధృవీకరణ పత్రాలతో ఈ నెల 22 నుంచి జూన్ 5 వరకు కళాశాలలో నేరుగా హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి .. పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్



**భువనగిరి,మే 21 (ప్రజాజ్యోతి)**

బక్రీద్,పండుగ సందర్భంగా భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, అధ్యక్షతన యాదాద్రి జిల్లా ఎస్పీ,మరియు డి ఎస్పీ ఆదేశాలతో శాంతి సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొని మాట్లా డుతూ త్యాగాలకు ప్రతీక అయిన టువంటి బక్రీద్ పండుగ ను కుల మతాలకు అతీతంగా అందరు కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ శాంతి సమావేశం లో ఇరు వర్గాల కుల పెద్దలు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ పదవి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న నాగారం శంకర్"

**భువనగిరి,మే 21(ప్రజాజ్యోతి)**

సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్,పార్టీ అనుబంధ విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పదవికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని న్యూ వివేరా హోటల్ లో జరిగింది. ఈ సందర్భంగా ధరఖాస్తులను,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఉమ్మడి జిల్లా పరిశీలకులు మందుల సూర్య కిరణ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బీర్ల అయియ్య,మరియు ఉమ్మడి జిల్లా పరిశీలకులు మందుల సూర్య,కిరణ్ ను కలిసి ఎస్సీ విభాగానికి చైర్మన్ పదవి తనకు కేటాయించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగారం శంకర్ మాట్లాడుతూ గత ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు చేసానని ఏనాడూ కూడ పదవి ఆశించలేదని అన్నారు. అదే విధంగా ఎన్నో అసెంబ్లీ మరియు ఎంపి ఎన్నికల్లో ఎస్సిలను ఏకం చేసి గెలిపించడం జరిగిందని అన్నారు. కావున ఎస్సి సెల్ చైర్మన్ పదవిని తనకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె



జహంగీర్, పీసీసీ కార్యదర్శి ఫోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు దర్గా హరిప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల తర్వాత పాలవరం గౌడ సంఘానికి లైసెన్స్...

**అనంతగిరి మే 21 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండలం పరిధిలో పాలవరం గ్రామ గౌడ సంఘానికి 15 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ లైసెన్స్ మంజూరుకావడంతో గ్రామ గౌడ కులస్తుల్లో ఆనందం నెలకొంది. ప్రభుత్వ గుర్తింపు లేకపోవడంతో ఇన్నేళ్లుగా సంక్షేమ పథకాలు, వృత్తికి సంబంధించిన ప్రభుత్వ ప్రయోజనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు. ఈ సమస్యను గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షుడు, సర్పంచ్ కాసాని వెంకయ్య ఉపసర్పంచ్ వెంకన్నతో కలిసి



జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పలుమార్లు అధికారులను కలిసి సమస్య తీవ్రతను వివరించడంతో స్పందించిన అధికారులు సంఘానికి లైసెన్స్ మంజూరు చేశారు. లైసెన్స్ మంజూరుతో గౌడ వృత్తిదారులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు లభించడంతో పాటు సంక్షేమ పథకాలు అందే అవకాశం ఏర్పడిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ గౌడ వృత్తిని కాపాడేందుకు సర్పంచ్ కాసాని వెంకయ్య, ఉపసర్పంచ్ వెంకన్న, పాలకవర్గం నిరంతరం కృషి చేశారని గౌడ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి పాలవరం గౌడ సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# దేవాలయ భూమి కౌలు వేలం పాట త్వరలో నిర్వహిస్తాం -దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుమతి

**నాంపల్లి,మే,21(ప్రజా జ్యోతి)**

:మండల కేంద్ర పట్టణమైన నాంపల్లి అంగడి బజారులోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయ భూమి బహిరంగ కౌలు వేలం పాట మే 20న బుధవారం నిర్వహించవలసి ఉండగా, అనివార్య కారణాలవల్ల దేవాదాయ శాఖ సిబ్బంది బహిరంగ కౌలు



వేలం పాటకు హాజరు కాకపోవడం వల్ల తాత్కాలికంగా వాయిదా పడడం జరిగింది. వచ్చేవారం తప్పనిసరిగా బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని, రైతులకు కలిగిన ఇబ్బందికి చింతిస్తున్నామని ఆమె చెప్పారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ చైర్మన్‌గా గుంటూరు రాము ఎన్నిక

**గరిడేపల్లి,మే 21(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రాతి గుడి దేవాలయ చైర్మన్‌గా గుంటూరు రాము గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు,భక్తులు,గ్రామానికి చెందిన ఆడబిడ్డలు అందరూ ఈ దేవాలయ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి అనుగ్రహం పొందాలని కోరారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మండాది వెంకయ్య, ఉపాధ్యక్షులుగా బొబ్బ రామిరెడ్డి, కుంభం వీరయ్య,కార్యదర్శులుగా కొలిపాక రాము,మేకపోతుల పురుషోత్తం,కోశాధికారులుగా రావుల ముత్యాలు,పెండెం ఏడుకొండలు,కార్యవర్గ సభ్యులు గా రావుల బాలకృష్ణ,కుక్కునూరి నవీన్,సాముల జనార్ధన్ రెడ్డి,కుర్ర నాగరాజు,పెండెం హేమలతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నలజాల రామారావు,గట్టికొప్పుల కృష్ణారెడ్డి,తదితర భక్తులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా ఎర్రమట్టి తరలింపు

**రెండు టిప్పర్లు సీజ్.. నలుగురిపై కేసు నమోదు**

**కొండమల్లేపల్లి, మే 21, (ప్రజాజ్యోతి):**

చింతకుంట్ల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో రెండు టిప్పర్లు ఎర్రమట్టి లోడుతో వెళ్తుండగా వాటిని అడ్డుకుని తనిఖీ చేశారు. పట్టుబడిన టిప్పర్ల నంబర్లు టి ఎస్ 04 యు డి 1337 మరియు టీఎస్05 యు ఎఫ్ 5707గా గుర్తించారు. వాహనాలకు సంబంధించి ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. మొదటి టిప్పర్ డ్రైవర్ కల్లు భూపాల్ రెడ్డి, యజమాని వెంకన్న గౌడ్ కాగా, రెండవ టిప్పర్ డ్రైవర్ పురం వంశీ, యజమాని జానపాటి రామకృష్ణగా గుర్తించారు. చింతకుంట్ల గ్రామ శివారులోని బొంత వెంకన్న తండ్రి ముత్తయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో నుంచి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని టిప్పర్లలో లోడ్ చేసి కొండమల్లేపల్లిలో అమ్మకానికి తరలిస్తుండగా పట్టుబడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై అజ్మీరా రమేష్ వెల్లడించారు.



# సంస్థాన్ నారాయణపురం లో..సింగిల్ విండో చైర్మన్ పదవులు.. బడుగులకు దక్కేనా..!?

**కాంగ్రెస్ ప్రభుత్వ కులగలన ప్రకారం పదవులు వచ్చేనా..!**

**నాయకులకు జై కొట్టడం.. పార్టీకి సేవ చేయడమే మా పనా..**

**అంతర్ మదనములో కాంగ్రెస్లోని బడుగు బలహీన వర్గాలు**

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మనసులో చోటు ఎవరికి..**

సంస్థాన్ నారాయణపురం,

మే 21, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం త్వరలో ఎంపిక చేయబోయే సింగిల్ విండో అధ్యక్ష పదవులలో బిసి, ఎస్ సి, ఎస్ టి లకు అవకాశం కల్పిస్తారా..? లేక ఎప్పటిలాగే అగ్రవర్ణాలకే అధ్యక్ష పదవులను కట్టబెడతారా..! అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలలో తీవ్రంగా మధనం జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ ప్రత్యక్ష ఎన్నికల్లో అవకాశాలు లభించని పలువురు బడుగు బలహీన వర్గాల నాయకులు నామినేటెడ్ పదవుల పై ఆశలు పెంచుకున్నారు. నామినేటెడ్ పదవుల భర్తీ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎంపిక చేసిన వారినే ప్రభుత్వం నియమించనున్నది. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో పాలకవర్గాలను గతంలో లాగా ఎన్నికలతో కాకుండా ప్రభుత్వమే కాంగ్రెస్ నాయకులను నామినేట్ చేసే పద్ధతిని అనుసరిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్నికలు పెట్టినా ఎక్కువ శాతం అధ్యక్ష పదవులను అగ్రవర్ణాల నాయకులకు, పెట్టుబడిదారులకు ఇవ్వడం అన్ని పార్టీలకు పరిపాటిగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి రాష్ట్రంలో ఏ కులం ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తేల్చింది. ఈ లెక్కలను బయటపెట్టిన ప్రభుత్వం సింగిల్ విండో అధ్యక్ష పదవులలో బీసీ ఎస్సీ ఎస్టీ లకు జనాభా దామాషా ప్రకారం అధ్యక్ష పదవులను కట్టబెడుతుందా లేదా అన్నది కాంగ్రెస్ పార్టీ నాయకులలో సంశయంగా మారింది. ఏండ్ల తరబడి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పని చేస్తున్న అనేకమంది బడుగు బలహీన వర్గాల నాయకులు తమకు సింగిల్ విండో అధ్యక్ష పదవులు ఇవ్వాలని ఆశిస్తున్నారు. ఎన్నికలకు ముందు వివిధ పార్టీలలో పనిచేసి కాంగ్రెస్లో చేరిన పలువురు నేతలు సైతం తమకు సింగిల్ విండో అధ్యక్ష పదవులు ఇతర కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవులను ఇవ్వాలని ఆశిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండు సింగిల్ విండో లు ఉన్నాయి. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఒకటి ఉండగా, గుజ్జ గ్రామంలో మరొకటి ఉన్నది. ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్ డైరెక్టర్ లను ఎంపిక చేయనుండడంతో కాంగ్రెస్ పార్టీలోని అనేకమంది బడుగు బలహీన వర్గాల నాయకులు ఆ పదవులపై ఆశలతో ఎదురుచూస్తున్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మనసులో చోటు ఎవరికి..

సంస్థాన్ నారాయణపురం మండలంలోని రెండు సింగిల్ విండోల అధ్యక్ష డైరెక్టర్ ల పదవులలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోని బీసీ ఎస్సీ ఎస్టీలకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. ఎన్నో ఏండ్లుగా పార్టీని నమ్ముకొని సేవలు చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన వారు డబ్బులు పెట్టి ఎన్నికల్లో పోటీ చేయలేని పలువురు నామినేటెడ్ పదవులలోనైనా తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సింగిల్ విండో అధ్యక్ష పదవి ఎప్పుడు అగ్రవర్ణాలకే అవకాశం లభిస్తూ వస్తున్నది. ఇప్పటివరకు ఈ పదవిలో వర్గానికి చెందిన బత్తుల కృష్ణయ్య యాదవ్ కొంతకాలం మినహా జనగాం గ్రామానికి చెందిన వెన్రెడ్డి నరేందర్ రెడ్డి, గడ్డం మురళీధర్ రెడ్డి లు ఎక్కువ కాలం అధ్యక్ష పదవిలో పనిచేశారు. అనంతరం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన జక్కిడి జంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుంచి సింగిల్ విండో అధ్యక్షునిగా పదవి చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ లో గెలుపొందిన పలువురు చైర్మన్ లను అవిశ్వాసం పెట్టించి తొలగిస్తుండడంతో అనేకమంది చైర్మన్లు తమ పదవులను కాపాడుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొందరు కోర్టు మెట్లకి పదవులను కాపాడుకుంటూ వచ్చారు. అదే కోవలో జక్కిడి జంగారెడ్డి సైతం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి పదవీ కాలాన్ని పూర్తి చేశారు. ఇటీవల కోర్టు కొత్త అధ్యక్షులు వచ్చేవరకు పాత అధ్యక్షులనే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంతో మళ్ళీ అదే పదవిలో కొనసాగుతున్నారు. మళ్లీ సింగిల్ విండో అధ్యక్ష పదవిని రెండోసారి నామినేట్ ద్వారా పొందాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వద్ద జెక్కిడి జంగారెడ్డి పైరవీలు చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. ఈ సింగిల్ విండో అధ్యక్ష పదవి కోసం ఎస్సీ వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ డిసిసి ఉపాధ్యక్షునీగా పనిచేసిన మందుగల బాలకృష్ణ సైతం పదవిని ఇవ్వాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరినట్లుగా తెలుస్తున్నది. అదేవిధంగా ఇప్పటివరకు సింగిల్ విండో ఉపాధ్యక్షునిగా పనిచేసిన కిషన్ నాయక్ ఎస్టీ సామాజిక వర్గం నుంచి తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే ని కోరుతున్నట్లుగా తెలుస్తుంది. మండల కేంద్రానికి చెందిన బీసీ నాయకుడు, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సైతం సింగిల్ విండో అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి భర్త గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి సైతం అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి సైతం బిఆర్ఎస్ పార్టీలో ఎంపీపీ గా ఎన్నికై సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి రాజగోపాల్ రెడ్డికి ఎన్నికల్లో మద్దతుగా నిలిచారు. జనగామ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బీసీ సామాజిక వర్గానికి చెందిన శంకరయ్య గౌడ్ సైతం పదవిని ఆశిస్తున్నారు. గుడిమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మన్నే నర్సిరెడ్డి, గతంలో జెడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయిన బీసీ నాయకుడు ముద్దంగుల నరసింహ లు సైతం సింగిల్ విండో అధ్యక్ష పదవులను ఆశిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. చిమిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి సాధారణ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జైపాల్ రెడ్డి సైతం సింగిల్ విండో చైర్మన్ పదవి లేదంటే






ఎంపీపీ, జడ్పిటిసి పదవులలో ఏదో ఒకటి కావాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నీ కోరుతున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీలోని బడుగు బలహీన వర్గాల నాయకులు మాత్రం తాము నిత్యం పార్టీ కోసం సేవ చేస్తున్నామని, ఈసారి అగ్రవర్ణాలకు కాకుండా తమకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరుతున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. సంస్థాన్ నారాయణపురం జనగామ గ్రామాల వారికే ఎప్పుడు అధ్యక్ష పదవులు ఇస్తున్నారని ఈసారి ఇతర గ్రామాల వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. గుజ్జ సింగిల్ విండో చైర్మన్ పదవిలో ఇప్పటివరకు పలువురు బిసి ఎస్సి వర్గాల చెందిన వారు అధ్యక్షులుగా పనిచేశారు. ఈ సింగిల్ విండో పై సిపిఎం పార్టీ నేతలు పలువు రు అధ్యక్షులుగా పనిచేశారు. తాజాగా సిపిఎం పార్టీకి చెందిన దూడ యాదవ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వర్గీయ చిన్నం చలమయ్య, సిపిఎం కు చెందిన రంగారెడ్డి, బండా శ్రీశైలం, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాజీ తెలుగుదేశం పార్టీ నేత ఏర్పుల సుదర్శన్ లు సింగిల్ విండో అధ్యక్ష పదవి తోపాటు డిసిసిబి డైరెక్టర్గా కొనసాగారు. ఏర్పుల సుదర్శన్ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసారి సింగిల్ విండో అధ్యక్ష పదవిని ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరుతున్నారు. అలాగే బీసీ వర్గానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం, ఎస్సీ వర్గానికి చెందిన ఎర్ర వెంకటేశం, పుట్టపాక మాజీ సర్పంచ్ నోముల మాధవరెడ్డి సైతం అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి గత ఎన్నికల్లో జడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయిన కుక్కల నరసింహ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిల్లాపురం గ్రామానికి చెందిన బీసీ నాయకుడు కుక్కల నరసింహ సింగిల్ విండో అధ్యక్ష పదవిని ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్టి వర్గానికి చెందిన కరెంటు బిక్షపతి నాయక్ ఈసారి ఎస్టీ సామాజిక వర్గానికి గుజ్జ సింగిల్విండో చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరుతున్నారు. సర్వేల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుత్త శేఖర్ రెడ్డి, గుత్తా శ్రీధర్ రెడ్డి, వెనుముల శంకర్ రెడ్డి లు సైతం ఈ పదవిని ఆశిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. మరి ఈ రెండు సింగిల్ విండోల అధ్యక్ష పదవులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎవరికి ఇస్తారనేది ఈ నెలాఖరు వరకు తేలనున్నది.

# సంస్థాన్ నారాయణ పురంలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**సంస్థాన్ నారాయణపురం,**

మే 21, (ప్రజాజ్యోతి) : దిగవంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో కీలకమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు కత్తుల లక్ష్మయ్య, సీనియర్ నాయకులు మందు గుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, రత్తిపల్లి



యాదయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, నాయకులు రాచకొండ రమేష్, గుత్తా శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, చిలువేరు శంకర్, బల్గూరి శివ, నాయకులు ఎర్రోళ్ల రాములు, బత్తుల యాదగిరి, రేవనపల్లి బిక్షం, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వరిగడ్డి ని తగలబెట్టకండి

## యాదాద్రి గోషాలకు వరిగడ్డి పంపించిన సిపిఐ నాయకుడు చిలువేరు అంజయ్య

**సంస్థాన్ నారాయణపురం,**

మే 21, (ప్రజాజ్యోతి) : రైతులు వరిగడ్డిని తగలబెట్టవద్దని పర్యావరణాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిలువేరు అరుణ అంజయ్య కోరారు. గురువారం లారీ వరిగడ్డిని సొంత ఖర్చులతో సేకరించి యాదాద్రి లోని గోశాలకు పంపి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా రైతులు తమ పొలంలోని వరిగడ్డిని తగలబెట్ట వద్దని, దానివలన పర్యావరణం దెబ్బతింటుందని



పోషకాలు నష్టపోతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, నోముల యాదయ్య, చిన్న జంగయ్య, మాధగోని బాలరాజు, బాలు నాయక్, జక్కడి మల్లారెడ్డి, చిలువేరు మల్లికార్జున్, రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన పోరాటయోధుడు జలగం జనార్దన్ సార్..

**నూతనకల్ ..మే 21 (ప్రజా జ్యోతి):**

దేశంలో దోపిడీ పీడనలు పోయి సమసమాజం రావాలని, దానికోసం తుపాకీ పట్టి పోరాటం చేసిన ప్రతిఘటన పోరాట యోధుడు, వీరుడు జలగం జనార్ధన్ (అలియాస్ జెన్ను సార్) అని ఐ ఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కామ్రేడ్ గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం లో జెన్ను సార్ 5వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజల జీవితాలు మారాలంటే,ఈ దేశంలో సమసమాజం రావాలనీ,ఒక మనిషి మరొక మనిషిని, ఒక వర్గం మరొక వర్గాన్ని దోపిడీ చేసే ఈ దోపిడీ వ్యవస్థ పోయి, శ్రమకు తగ్గ ఫలితం వచ్చి అందరూ సమానమే అనే వ్యవస్థ రావాలని తన జీవితాంతం పోరాడిన మహా విప్లవ నేత జలగం జనార్దన్ అని అన్నారు. ప్రస్తుత సూర్యపేట జిల్లాలోని ఏపూరు గ్రామంలో పుట్టిన జెన్ను సార్ చిన్నతనంలోనే విప్లవం వైపు ఆకర్షితులై చనిపోయే వరకు తను నమ్మిన పంథాతోనే బ్రతికాడని,కార్యకర్తగా అజ్ఞాత జీవితంలోకి వెళ్లి నాయకుడిగా బయటికి వచ్చాడని,14 సంవత్సరాలు విరామం కోరకుండా అజ్ఞాత జీవితం గడిపాడని, పార్టీని బలోపేతం



చేయడం కోసం ఎంత గానో శ్రమించాడని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీకి పెద్ద దిక్కుగా ఉండి, ఎక్కడ ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా తను ఆ చోటుకు వెళ్లేవాడని, జెన్ను సార్ ప్రజలకు ఒక ధైర్యం అని అన్నారు.దేశంలో రోజురోజుకూ బీజేపీ నాయకత్వంలో పెరిగిపోతున్న అంతరాలు,విద్వేషాలు కుల మత రాజకీయాలను ఎదిరించాలంటే బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత ఇవాళ కమ్యూనిస్టుల మీద,విప్లవ కారుల మీద ఉందని, కాబట్టి ప్రజలని చైతన్య పరిచి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని, ఆ దిశగా మన చర్యలు ఉంటేనే జెన్ను సార్ విప్లవ ఆశయాన్ని సాధించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేసోజు మధు,దగ్గుల మల్లయ్య, బిక్కి రవి, జటంగి సతీష్,గడ్డం పాపయ్య,కూసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు

**నూతనకల్.. మే 21 (ప్రజా జ్యోతి):**

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం కృషిచేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కట్ట మల్లారెడ్డి భూరెడ్డి సంజీవరెడ్డి నకిరేకంటి వెంకన్న తోణుకునూరి సైదులు గౌడ్ జటంగి గణేష్ యాదవ్ బండపల్లి సాగర్ గౌడ్ బంటు బద్రి బద్దం ప్రశాంత్ రెడ్డి మద్దెల సురేందర్ చురుకంటి చంద్రారెడ్డి మేడిపల్లి అశోక్ నెల్లుట్ల మహేష్ నకిరేకంటి మధు బొడ్డుపల్లి అంజయ్య బోల్క ౨ఉన్నారు.



# నాంపల్లిలో బొడ్డుపల్లి శ్రీను ఆత్మహత్యపై కేసు నమోదు

నాంపల్లి,మే,21,(ప్రజాజ్యోతి) మండల కేంద్ర పట్టణమైన నాంపల్లిలో బుధవారం సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో బొడ్డుపల్లి శ్రీను అనే వ్యక్తి తన నివాస గృహంలో అనుమానాస్పదంగా ఉరి వేసుకుని మృతిచెందినట్లు అతని తండ్రి బొడ్డుపల్లి కోటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కే లింగారెడ్డి తెలిపారు.బొడ్డుపల్లి శ్రీను ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం బుధవారం రాత్రి అందడంతో అతని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాత్రిపూటనే దేవరకొండ మార్చురీకి తరలించడం జరిగిందని తెలిపారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఎస్సై వెల్లడించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు చెప్పారు.దేవరకొండ మండలం ఎర్రారం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీను వివాహం నాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన రాజమ్మతో జరిగింది. చాలా కాలంగా బొడ్డుపల్లి శ్రీను నాంపల్లిలో నివాసం ఏర్పాటు చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. బొడ్డుపల్లి శ్రీను ఆత్మహత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై కే లింగారెడ్డి పేర్కొన్నారు.



**శ్రీను ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న జనం :**

మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన బొడ్డుపల్లి శ్రీను ఆత్మహత్యపై గ్రామస్తులు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బొడ్డుపల్లి శ్రీను అనే వ్యక్తి కష్టం చేసుకుని జీవించే వ్యక్తిని, ఎవరిని ఇబ్బంది పెట్టే వ్యక్తి కాదని, గత కొంతకాలంగా మానసికంగా బాధపడుతున్నట్లు, కుటుంబంలో ఏర్పడిన తగాదాల వల్లనే అతను చనిపోయి ఉండవచ్చని, అతని చావు ను చూస్తే ఆత్మహత్యగా కనిపించడం లేదని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు కనిపిస్తుందని పలు అనుమానాలు వ్యక్తం చేశారు.బొడ్డుపల్లి శ్రీను మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని, కుటుంబ సభ్యుల ఫోన్ కాల్ దాటాలను పరిశీలించాలని గ్రామస్తులు పలువురు డిమాండ్ చేశారు.

# నియోజకవర్గ రాజకీయ పార్టీల సమావేశం

**ఆలేరు మే 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆంజనేయులు 97 ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయ పార్టీల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల సంఘం మరియు ఎన్నికల అధికారి నుండి ప్రకటితమైన స్పెషల్ ఇంటెన్సేవ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సవరణ యొక్క షెడ్యూల్ విడుదల అయిందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలో గల బూతు లెవల్ ఆఫీసర్లు జూన్ 25న ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి ఇనుమరేషన్ ఫారం అందజేట మరియు దాని యొక్క ఆవశ్యకత గురించి ఓటర్లందరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏ బూతు ఏజెంట్లను నియమించి బిఎల్ఓ లతోపాటుగా ఇంటింటి సర్వేలో పాల్గొని వారికి సహకరించాలని అన్నారు. డబల్ ఓటు మరియు శాశ్వతంగా వలస వెళ్లిన వారి యొక్క వివరాలను బిఎల్ఓ లకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరాజు, ప్రకాష్ రెడ్డి ,ఉప్పలయ్య , సంపత్, మహేందర్ రెడ్డి, ఆర్ఐ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

